మహాత్ముడికి జోహార్లు

- సత్యం అహింసా ఆయుధాలతో దేశానికి స్వాతంత్ర్యం
- మహాత్ముడి సేవలు మరువలేనివి
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 2 : భారత స్వాతంత్ర పోరాటంలో గాంధీజీ వినూత్నమైన మార్గాన్ని ఎంచుకుని సత్యం అహింసా అనే ఆయుధాలతో ఆంగ్లేయులపై పోరాటం కొనసాగించి దేశానికి స్వాతంత్ర్యం సాధించిపెట్టిన మహనీయుడని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ మొదటి రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ఎమ్మెల్యే కృష్ణారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాటంలో నాయకులందరినీ అహింసా మార్గంలో నడిపించి బ్రిటిష్ పాలకులను తరిమికొట్టడంలో విజయం సాధించారన్నారు. మహాత్ముడి పోరాటం ప్రపంచ దేశాలకు అహింసా మార్గాన్ని చేపిందన్నారు. జాతిపిత చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆయన ఆశయాలను కొనసాగించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్‌రావు, పగుడాల శిరీషాబాబూరావు, జూపల్లి సత్యనారాయణ, ముద్దం నర్సింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీశ్ గౌడ్, సబీహాగౌసుద్దీన్, మహేశ్వరీశ్రీహరి, మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబూరావు, తూము శ్రవణ్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ నేతలు ప్రభాకర్ గౌడ్, అంబటి శ్రీనివాస్, సాయి శ్రీనివాస్, వెంకటేశ్ చౌదరి, పాతూరి గోపి, రాజేశ్ రాయ్, వెంకట్‌రెడ్డి, జంగయ్య యాదవ్, భాస్కర్‌రావు తదితరులున్నారు.



కేపీహెచ్‌బీ కాలనీ మొదటి రోడ్డులో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్లు శ్రీనివాస్‌రావు, సత్యనారాయణ, శిరీషాబాబూరావు, నర్సింహ యాదవ్, రవీందర్ రెడ్డి, సతీశ్ గౌడ్, సబీహాగౌసుద్దీన్, మహేశ్వరీశ్రీహరి తదితరులు

ఆల్విన్ కాలనీ డివిజన్‌లో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్, పార్టీ శ్రేణులు

హైదర్‌నగర్ డివిజన్‌లో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు, పార్టీ నేతలు

వివేకానందనగర్ డివిజన్‌లో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, కాలనీ అసోసియేషన్ వాసులు

జింకలవాడలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్లు నర్సింహయాదవ్, సతీశ్‌గౌడ్ తదితరులు

చిత్తారమ్మ బస్తీ డబుల్ బెడ్ రూం ఇండ్ల సముదాయంలో మొక్కలు నాటి నీరు పోస్తున్న లబ్ధిదారులు

అర్హులందరికీ విడతల వారీగా ఇండ్ల కేటాయింపు

డబుల్ బెడ్రూమ్ ఇండ్లు దక్కిన పేదలకు అభినందనలు తెలుపుతున్న కార్పొరేటర్ సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ నరేంద్రాచార్య

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 2 : అర్హులైన పేలందరికీ విడతల వారీగా డబుల్ బెడ్రూమ్ ఇండ్లు కేటాయించడం జరుగుతుందని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం కూకట్‌పల్లి డివిజన్ పరిధిలో డబుల్ బెడ్రూమ్ ఇండ్లు దక్కిన పేదలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట తప్పారని పేదలందరూ ఆత్మగౌరవంతో జీవించాలన్న లక్ష్యంతో డబుల్ బెడ్రూమ్ ఇండ్లను నిర్మించి రూపాయి ఖర్చు లేకుండా పారదర్శకంగా పేదలకు కేటాయిస్తున్నారని కొనియాడారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో పేదల కోసం 4400 డబుల్ బెడ్రూమ్ ఇండ్లు నిర్మించారని విడతల వారీగా అర్హులందరికీ ఇండ్ల కేటాయింపు జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే కృష్ణారావు నాయకత్వంలో నియోజకవర్గంలోని పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య, సీవో సుజాత, డివిజన్ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, నూనె రాజు ఉన్నారు.

మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఆందోళన

కేపీహెచ్‌బీ కాలనీ మొదటి రోడ్డు మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేస్తున్న జర్నలిస్టులు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 2 : దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని, మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని.. అక్రిడేషన్ జర్నలిస్టులకు రైల్వే పాస్‌లను పునరుద్ధరించాలని కూకట్‌పల్లి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సోమవారం కేపీహెచ్‌బీ కాలనీ మొదటి రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడంతో పాటు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ కూకట్‌పల్లి అధ్యక్షుడు ఎం.ఎ.కరీమ్, కార్యదర్శి రంజిత్, జిల్లా నాయకులు శ్రీనివాస్, గంగరాజు, వేణు, కిరణ్, జైకుమార్, తిరుపతి, చంద్రకుమార్, శశిధర్ శాస్త్రి, హరిబాబు, సాగర్‌రెడ్డి, క్రాంతి, రాము, హరి, వెంకటేశ్, సురేశ్, రామారావు, నర్సింహ తదితరులున్నారు.

సేవా భారతి పబ్లిక్ ఛారిటబుల్ ట్రస్టు వార్షికోత్సవం

విద్యార్థులకు చెక్కులు అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

అల్లాపూర్,అక్టోబర్2: సేవా భారితి పబ్లిక్ ఛారిటబుల్ ట్రస్టు 17 వార్షికోత్సవ వేడుకలు సోమవారం మోతీనగర్ ప్రాంతం శ్రీశృంగేరి శంకరమఠంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బయో పోర్ ఇండియా ఫార్మసిటికల్ సంస్థ వ్యవస్థాపకులు డా.రంజిశెట్టి జగదీశ్ బాబు హాజరై మాట్లాడుతూ.. విద్య, ఉపాధి, ఆరోగ్యంపై సేవాభారతి చేస్తున్న సేవలు అభినందనీయమని, అందులో తాను కూడా భాగస్వామిగా ఉన్నందుకు సంతోషంగా ఉందన్నారు. అనంతరం పలు రంగాల్లో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు చెక్కులను అందజేశారు. ఈ వేడుకలో ఆలీవ్ మిఠాయి సంస్థల అధినేత దొరరాజు, సేవా భారతి చైర్మన్ బి.సీతారామయ్య, మేనేజింగ్ ట్రస్టు బైరెడ్డి సూర్యనారాయణ, ట్రస్టీలు సీఎస్ ఆర్ మూర్తి, పీఏఎస్ మూర్తి, జి.ఉమాహేశ్వర్లు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి కృషి

వసంతనగర్‌కాలనీలో సీనియర్ సిటిజన్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 2 : సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా వసంతనగర్ కాలనీలో వివిధ రంగాలలో ఉన్నత సేవలందించిన సీనియర్ సిటిజన్లకు ఎమ్మెల్యే కృష్ణారావు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయా రంగాలలో సమాజానికి సేవలందించిన సీనియర్ సిటిజన్లను సన్మానించడం పూర్వజన్మసుకృతమని.. నేటితరానికి ఆదర్శప్రాయులని కొనియాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, స్థానిక నేతలు సాయిబాబా చౌదరి, శ్యామలరాజు, నాగేశ్వర్‌రావు, సురగణ రాణాప్రతాప్ తదితరులున్నారు.

తెలుగు భాషలాగా ఇంగ్లీష్ మాట్లాడాలి



కూకట్‌పల్లి పీఎన్ఎం పాఠశాలలో ఉచిత ఆన్‌లైన్ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవంలో ఎంఈవో ఆంజనేయులు, రామేశ్వర్‌గౌడ్, ఉపాధ్యాయులు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 2 : ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి తెలుగుభాష మాట్లాడినట్లుగా ఆంగ్లభాషను మాట్లాడేలా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఆంగ్లభాషలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కూకట్‌పల్లి ఎంఈవో ఆంజనేయులు అన్నారు. ఎస్‌సీఈఆర్‌టీ సహకారంతో విల్ టూ కెన్.. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ డైరెక్టర్ రామేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా ఉపాధ్యాయులకు 40 రోజులు ఉచితంగా ఆన్‌లైన్ ఇంగ్లీష్ తరగతులను నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా సోమవారం కూకట్‌పల్లి పీఎన్ఎం పాఠశాలలో జిల్లా విద్యార్థికారిని విజయకుమారి, ఏఎంవో రవీందర్‌రాజు పర్యవేక్షణలో శిక్షణా తరగతులను ఎంఈవో ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన ఆంగ్లభాష బోధన అందించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో 400 మంది ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వినాయక వేడుకలలో లక్కీ డ్రా..

మధులికకు ఎలక్ట్రిక్ స్కూటీని అందిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్

మియాపూర్, అక్టోబర్ 2 : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండ వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో వినాయక వేడుకల సందర్భంగా నిర్వహించిన లక్కీ డ్రా విజేతకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ ఎలక్ట్రిక్ స్కూటీని బహుమతిని సోమవారం అందించారు. వినాయక నిమజ్జనం రోజున విజేతలను ఎంపిక చేయగా..రాజీవ్ గాంధీనగర్‌కు చెందిన మధులిక రెండో బహుమతిని గెలుచుకున్నది. ఈ మేరకు ఈ స్కూటీని వినాయక భక్త బృందానికి కార్పొరేటర్ దొడ్ల ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా విజేతను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

గణనాథుడి లడ్డూ రూ.1.25 లక్షలు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 2 : కూకట్‌పల్లి ప్రకాశ్‌నగర్‌లోని శ్రీవినాయక భక్తబృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూ వేలంపాటలో రూ.1.25 లక్షలకు అరిపాక కృష్ణ కైవసం చేసుకున్నాడు. కార్యక్రమంలో సీహెచ్.మహేందర్, రాఘవేందర్, సాయిప్రకాశ్, నారాయణ రాజు, నరేందర్, శివ, శ్రీధర్, దుర్గాప్రసాద్, కృష్ణ, హర్షిత్ ఉన్నారు.